# నవతరం
నేటితరం కోసం...

హైదరాబాద్ | మంగళవారం 23 డిసెంబరు 2025 | సంపుటి:11 | సంచిక : 244 | పేజీలు: 4 | వెల : రూ.5


### ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ:పవన్

- పర్యాటకం సురక్షితం అనే భావన పర్యాటకుల్లో కలగాలన్న పవన్
- పర్యాటక ప్రదేశాల్లో ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అమలుకు సూచన
- టూరిజం హాట్ స్పాట్లలో హెలీపోర్టులు అభివృద్ధి
- నిర్ణీత కాలవ్యవధిలో అమలు చేయాలని వెల్లడి



# బీఆర్ఎస్‌ను ఎండగట్టాలి

### కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో విస్తృత చర్చకు సీఎం నిర్ణయం

### బీఆర్ఎస్ హయాంలో చేసిన నిర్ణయాలు, ఒప్పందాలను సభలో బయటపెట్టాలి

### అవసరమైతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో నిజాలు చూపించాలి



హైదరాబాద్: జల వివాదాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో విస్తృత చర్చ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జలాలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని శాసనసభ వేదికగా పూర్తిగా ఎండగట్టాలని మంత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇటీవల విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను కాపాడడంలో విఫలమైందని చేసిన ఆరోపణల నేపథ్యంలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ పాలనలో జలాల వినియోగానికి సంబంధించిన నిర్ణయాలు, కేంద్రానికి రాసిన లేఖలు, కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని ఆధారాలతో సభలో వివరించాలని నిర్ణయించారు.సోమవారం రాత్రి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో దాదాపు మూడున్నర గంటల పాటు సమావేశమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో తీసుకోవాల్సిన వైఖరి, చర్చించాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రాజెక్టులపై సమగ్ర చర్చతెలంగాణఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ, కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను సభలో విస్తృతంగా చర్చించాలని సీఎం సూచించారు. సాగునీటి రంగంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి, బీఆర్ఎస్ చేస్తున్న

(మిగతా 2వ పేజీలో)


# 45 టీఎంసీలకు ఎట్ల ఒప్పుకున్నారు?

### పాలమూరు-రంగారెడ్డి జలహక్కులపై కాంగ్రెస్ చారిత్రక ద్రోహం

### తక్షణమే కేంద్రానికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలి: హరీశ్‌రావు

### లేకపోతే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతాం

హైదరాబాద్, డిసెంబర్ 22 : 90 టీఎంసీలతో ప్రతిపాదించిన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 45 టీఎంసీలే చాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఒప్పుకుందో చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. “ఆ నీళ్లతో ఎవరు బతుకుతారు? మహబూబ్‌నగరా? నల్లగొండా? రంగారెడ్డి జిల్లానా?” అంటూ ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది తెలంగాణ జలహక్కులకు తీరని ద్రోహమని పేర్కొంటూ, కేంద్రానికి రాసిన లేఖను తక్షణమే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు.సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, పాలమూరురంగారెడ్డికి 90 టీఎంసీల నీటిని కేటాయిస్తూ కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన జీవో246ను, 45 టీఎంసీలే సరిపోతాయని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖను చూపిస్తూ కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. డీపీఆర్ వెనక్కి వచ్చినా ప్రభుత్వం మౌనంగా ఉండటానికి కారణం ఏమిటని



(మిగతా 2వ పేజీలో)




# రాజకీయ మనుగడ కోసం కేసీఆర్ ఆరాటం

### ప్రజల తీర్పుతో కుదేలైన బీఆర్ఎస్

### కుటుంబ రాజకీయాలే పార్టీ పతనానికి మూలం: మంత్రుల విమర్శ

హైదరాబాద్, డిసెంబర్ 23: రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పూర్తిగా ఉనికి కోల్పోయిందని, ఆ పార్టీకి ఇప్పుడు తోలు తప్ప కండ లేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కండ కరిగిపోయిందని గ్రహించిన తర్వాతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన రాజకీయ మనుగడ కోసం ఫామ్‌హౌస్ వదిలి బయటకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులపై ప్రేమతో కాదు, పార్టీని కాపాడుకోవాలనే ఆందోళనతోనే ఆయన ప్రజల ముందుకు వచ్చారని స్పష్టం చేశారు.సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కలిసి జూపల్లి మాట్లాడారు. బీఆర్ఎస్ పతనానికి కుటుంబ రాజకీయాలే ప్రధాన కారణమని చెప్పారు. కొడుకు, అల్లుడు చుట్టూ తిరిగిన పాలన వల్లే ప్రజల్లో ఆ పార్టీపై నమ్మకం కోల్పోయిందని, ఈ వాస్తవం కేసీఆర్‌కు ఇప్పుడు ఆలస్యంగా అర్థమైందన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి,

(మిగతా 2వ పేజీలో)

# గోవాలో ఎన్డీయేకు ప్రజాభిమాన ముద్ర

### జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం

### సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలకు ప్రజల తీర్పు: ప్రధాని మోదీ

### రాష్ట్ర ఆకాంక్షల నెరవేర్పునకు మరింత నిబద్ధతతో పని చేస్తాం

### విజయానికి కారణమైన కార్యకర్తలకు ప్రధాని అభినందనలు



న్యూఢిల్లీ, డిసెంబర్ 22:గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలనకు, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు స్పష్టమైన మద్దతు ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో స్పందిస్తూ, గోవా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం మరింత కట్టుదిట్టంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తూ,

(మిగతా 2వ పేజీలో)



# నీటి హక్కులను తాకట్టు పెట్టింది బీఆర్ఎస్‌నే

### ఏపీకి మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది: ఉత్తమ్

### పాలమూరు ప్రాజెక్టు పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేకపోయారు?

### మేడిగడ్డ కుంగింపుపై సిగ్గుపడాలి.. విమర్శలు మానాలి

### పచ్చి అబద్ధాల మోతలో హరీశ్‌రావు దిట్ట: మంత్రి తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబరు 22 :తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టి, ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకున్న పార్టీ బీఆర్ఎస్‌నేనని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నీళ్లు అమ్ముకోవడమే కాకుండా కాంట్రాక్టులన్నీ కట్టబెట్టి

(మిగతా 2వ పేజీలో)




# నేషనల్ హెరాల్డ్ కేసు..

### సోనియా, రాహుల్‌కు నోటీసులు

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు

### వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత

### ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పిన హైకోర్టు





# అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ

### చట్టాన్ని రద్దు చేశారు: సీతక్క

# సైబర్ ఫ్రాడ్‌కు బలైన పంజాబ్ మాజీ ఐజీ.. తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య

**భారీ సైబర్ మోసంలో రూ.8.10 కోట్లు పోగొట్టుకున్న మాజీ ఐజీ**

**పాటియాలా నివాసంలో తుపాకీతో కాల్చుకున్న వైనం**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసిన అమర్ సింగ్ చాహల్**

**12 పేజీల సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



న్యూఢిల్లీ, నవతరం: పంజాబ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) అమర్ సింగ్ చాహల్ కన్నుమూశారు. భారీ సైబర్ మోసంలో రూ.8.10 కోట్లు నష్టపోయిన ఆయన, తీవ్ర మనస్తాపంతో సోమవారం తన నివాసంలో తుపాకీతో కాల్చుకున్నారు. దైనిక్ జాగరణ్ కథనం ప్రకారం, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పాటియాలాలోని తన నివాసంలో సెక్యూరిటీ గార్డుకు చెందిన రివాల్వర్‌తో ఆయన కాల్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన పది నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కొన ఊపిరితో ఉన్న చాహల్‌ను పార్క్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స ఫలించక ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి 12 నుంచి 16 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీజీపీ గౌరవ్ యాదవ్‌ను ఉద్దేశించి రాసిన ఈ లేఖలో, తాను మోసపోయిన తీరును, ఆర్థిక ఇబ్బందులను ఆయన వివరించారు. గత అక్టోబర్‌లో ఓ మోసపూరిత కంపెనీలో చాహల్ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. మొదట తన సొంత డబ్బు రూ.1 కోటి పెట్టుబడిగా పెట్టగా, ఆ తర్వాత కంపెనీ డిమాండ్ల మేరకు స్నేహితులు, బంధువుల నుంచి అప్పులు చేసి మిగతా మొత్తాన్ని చెల్లించారు. ఈ మోసంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు కూడా ఆయన లేఖలు రాసినట్లు సమాచారం. అమర్ సింగ్ చాహల్ కెరీర్‌లో వివాదాలు కూడా ఉన్నాయి. 2015లో జరిగిన బెహబల్ కలాన్, కోట్‌కపురా కాల్పుల ఘటనల్లో ఆయన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్, ఆయన కుమారుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులపై సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నత హోదాలో పనిచేసిన అధికారి సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

# నూతన కమిటీ ఆరోపణలన్నీ పచ్చిఅబద్ధాలు




హైదరాబాద్, నవతరం: హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పాత కమిటీ బాధ్యులపై ప్రస్తుత కమిటీ చేసిన ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని, కక్షపూరితంగా బుక్‌ఫెయిర్‌పై పెత్తనం కోసమే దిగజారి ఆరోపణలుచేస్తున్నారని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పూర్వ కార్యదర్శి, పూర్వ కోశాధికారి ఘాటుగా విమర్శించారు. బుక్‌ఫెయిర్ పూర్వ కార్యదర్శి కోయ చంద్రమోహన్, ఫౌండర్ సభ్యులు,పూర్వ కోశాధికారి పీ రాజేశ్వర్‌రావు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో డిసెంబర్ 22న(సోమవారం) మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. "సొసైటీ నిబంధనల ప్రకారం, ఎన్నికలకు వెళ్లే ముందు అకౌంట్స్ ఆమోదమనేది తప్పనిసరి. గత పదేళ్లలో జనరల్ బాడీ సమావేశాలు, ఎన్నికలు జరిగాయి. జనరల్ బాడీ సమావేశాలలో- ఆడిటర్ ఇచ్చిన ఆర్థికలావాదేవీల ఆమోదం తర్వాతనే ఎన్నికలు జరుగుతాయనేది తెలియదా?" అని కొత్త కమిటీ సభ్యులనుద్దేశించి కోయ చంద్రమోహన్ ప్రశ్నించారు. అంతేకాకుండా, పూర్వ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కోయ చంద్రమోహన్, పీ రాజేశ్వరరావు, శృతికాంత్ భారతీలపై దుష్ప్రచారం చేయడం సరైంది కాదనిబీ ప్రస్తుత బుక్‌ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్, ఉపాధ్యాక్షులు బాల్‌రెడ్డి, కార్యదర్శి వాసు చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమేనని కొట్టిపారేశారు. "గతంలోనే పూర్వ కార్యదర్శి శృతికాంత్ భారతిని నెట్టారనే కారణంతో బాల్‌రెడ్డిపై పాత కమిటీ చర్యకు దిగింది. దీనిని మనసులో పెట్టుకొని వ్యక్తిగతకక్షలకు దిగుతున్నారు. ఈ అసత్య- అసంబద్ధ ప్రచారాలు, తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయించకుండా పొట్టకొట్టడం కూడా ఇందులో భాగమే"అని అన్నారు. బుక్‌ఫెయిర్ పెత్తనమంతా తమ చేతులోనే ఉండాలనే దురుద్దేశంతో గోబెల్స్ ప్రచారం చేస్తూ దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. అంతేకాకుండా, కేవలం కక్షపూరితంగా వ్యవహరించి తనకు స్టాల్ కేటాయించకపోగా, వివిధ ఆరోపణలు చేస్తూ వ్యక్తిత్వహననానికి దిగుతున్నారని కోయ చంద్రమోహన్ తీవ్ర ఆవేదనను వ్యక్తంచేశారు. "నేను 2022లోనే కార్యదర్శి బాధ్యతల నుంచి వైదొలిగి, అప్పటి నూతన కార్యదర్శి శృతికాంత్ భారతికి అన్ని పత్రాలను అందించాను. కార్యదర్శి పదవీకాలం ముగియగానే, వాసు బాధ్యతలను స్వీకరించారు. అయితే ఆ తర్వాత రిలీవయిన కార్యదర్శికి ఎటువంటి సమాచారమివ్వకుండానే ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఉన్నటువంటి పాత బుక్‌ఫెయిర్ కార్యాలయంలోని బీరువా, సామాగ్రి తీసుకెళ్లారు" అని గుర్తుచేశారు.

**ఆధారాలతోసహా పూర్వ కోశాధికారి పీ రాజేశ్వర్ రావు వివరణ**

తాము తీసుకున్న ప్రతీ నిర్ణయం కమిటీలో ఆమోదించిన తర్వాతనే అమలు చేశామని పీ రాజేశ్వర్ రావు తెలియజేశారు. సంస్థకు కరెంట్ అకౌంట్ ఉండాలి కాబట్టి, నిబంధనలకు అనుగుణంగానే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)లో కరెంట్ అకౌంట్‌ను తెరిచినట్టుగా వెల్లడించారు. అలాగే ప్రత్యేకించి జీఎస్టీ పేమెంట్స్ కోసం ఐసీఐసీఐలో అకౌంట్ తీశామని, ఇవన్నీ కూడా ఆడిట్ జరిపి పొందుపరిచి ఉన్నాయని రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. "2018లో కన్వెన్షన్ సెంటర్‌కు డబ్బులు చెల్లించారనే ఆరోపణ సుద్ద అబద్ధం. అది అన్నపూర్ణ గార్డెన్స్ అనే కంపెనీకు స్టాల్ నిర్మాణం రీత్యా చెక్కు రూపంలోనే చెల్లించినది. ఇది కూడా ఆడిట్‌లో పొందుపరచబడింది" అని రాజేశ్వర్‌రావు చెప్పారు. గోబెల్స్ ప్రచారం చేస్తూ పూర్తిగా తప్పుదారి పట్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే 2017-2018 ఆర్థిక సంవత్సరం- జిల్లాలలో ప్రభుత్వ సహకారంతో జరిగిన పుస్తక ప్రదర్శనలకు బ్యాంక్‌లో డబ్బులు జమ కాలేదని గోబెల్స్ ప్రచారంలో భాగమన్నారు. "కానీ వాస్తవంగా ప్రభుత్వమిచ్చిన డబ్బంతా 2017-2018లో టీడీఎస్ కట్ కాగా మొత్తం బ్యాంక్ అకౌంట్లో జమైనది (వరంగల్- 4,98,190, మహబూబ్ నగర్ - 4,27,000, కామారెడ్డి - 2,45,000, సిద్ధిపేట- 3,12,000). ప్రతీదీను అడిట్ రిపోర్ట్‌లో పొందుపరచబడింది" అని కోశాధికారి రాజేశ్వరరావు తెలియజేశారు. 2014లో గత కమిటీ తమకు 20 లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ రూపంలో ఇస్తే, దానికి ప్రతీ సంవత్సరం జమ చేసి- 2024లో కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు యాకూబ్‌కు 78లక్షలు అందించామని తెలియజేశారు. "వాసు కార్యదర్శి కాగానే సుమారు 90 లక్షల రూపాయల వరకు ముందుగానే ఖాళీ చెక్కులపై కోశాధికారైన నాతో సంతకాలు చేయించుకొని, ఖర్చులు చూపించలేదు, వోచర్‌లపై సంతాకాలు తీసుకోలేదు. అకౌంట్స్ ఆమోదించకుండానే ఎన్నికలు జరిపి నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు" అని రాజేశ్వరరావు విమర్శించారు. ఇప్పటికైనా పాత కమిటీ బాధ్యులపై బురదజల్లే కార్యక్రమం ఆపాలని, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలు చేయవద్దని రాజేశ్వర్‌రావు కోరారు. ఇంకా మాట్లాడుతూ "తోటి సభ్యుడిపై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదు. తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాలివ్వకపోవడం దుర్మార్గమైన చర్యేకాకుండా, అప్రజాస్వామికమైన వైఖరి. అయితే భవిష్యత్తులో పాత- కొత్త కమిటీల సభ్యులు సుహృద్భావ వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలి" అని తెలియజేశారు. ఒక పత్రికలో సూచించినట్లుగా జస్టిస్ చంద్రకుమార్‌వంటి వారి సహకారంతో ప్రస్తుత విషయం మీద విచారణ జరిపించాలన్నారు. సొసైటీని ముందుకు తీసుకుపోవాలనే సదుద్దేశంతో ఫౌండర్ సభ్యుడిగా కోరుతున్నట్టుగా రాజేశ్వర్‌రావు చెప్పుకొచ్చారు.

## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై హైకోర్టు వ్యాఖ్యలు

డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయంజీహెచ్‌ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టులో విచారణ జరిగింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం తెలిపింది. అయితే ఆ నివేదికను బహిర్గతం చేయలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇటీవల కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటి వరకు అందిన 3,100 అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

## అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు: సీతక్క

రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్‌గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్కపథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడిజాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంపై విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టానికి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తీసేసి, ఆయనను మరోసారి హత్య చేసిందని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అదానీ, అంబానీల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని సీతక్క మండిపడ్డారు.

## ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ:పవన్

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు 100 శాతం భద్రతకు భరోసా ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా సురక్షితమన్న భావన పర్యాటకుల్లో కలిగేలా చూడాలని అన్నారు. అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు సంతోషంగా తిరిగి వెళ్లాలని, ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ తరలి వచ్చినప్పుడు వారికి భద్రమైన పరిస్థితులు కల్పించాలని, మహిళా పర్యాటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యాటక, దేవాదాయ, ఆర్ అండ్ బి శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రత్యక్షంగా పాల్గొనగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు పర్యాటక శాఖలో అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు.

## నీటి హక్కులను తాకట్టు పెట్టింది బీఆర్‌ఎస్‌నే

కమిషన్ల రాజకీయాలకు బీఆర్‌ఎస్ పాల్పడిందని మండిపడ్డారు. సోమవారం సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం టెండర్లు పిలవకముందే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉండగా, దాన్ని వాయిదా వేయించి ఏపీకి లాభం చేకూర్చింది ఎవరో ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేయించామని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయిస్తే, అందులో తెలంగాణకు 299 టీఎంసీలే చాలని, ఏపీకి 512 టీఎంసీలు ఇచ్చేందుకు అపెక్స్ కౌన్సిల్ మినిట్స్‌పై సంతకాలు చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి పాలమూరురంగారెడ్డి పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని కేసీఆర్‌ను ఉత్తమ్ ప్రశ్నించారు. నీటి కేటాయింపులపై ట్రైబ్యునల్ స్పష్టత ఇచ్చే వరకు డీపీఆర్‌కు ఆమోదం ఇవ్వబోమని సీడబ్ల్యూసీ 2023 ఏప్రిల్‌లోనే లేఖ రాసిందని తెలిపారు. పనులు ప్రారంభించకుండానే 90 టీఎంసీల కేటాయింపుతో జీవో జారీ చేయడంతో ఏపీ ప్రభుత్వం కోర్టుకు వెళ్లి ప్రాజెక్టును సంక్లిష్టం చేసిందన్నారు. 90 టీఎంసీలపై వివాదం ఉన్నందున తొలిదశలో 45 టీఎంసీలతో ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలని బీఆర్‌ఎస్ కోరినట్లే తామూ కోరామని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క మోటార్‌ను ఆన్ చేసి ప్రాజెక్టంతా పూర్తయినట్లుగా బీఆర్‌ఎస్ నేతలు ప్రచారం చేశారని విమర్శించారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని చెబుతున్నప్పుడు ఒక్క ఎకరానికైనా ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోయారని నిలదీశారు. నార్లాపూర్‌ఏదుల లింక్ కెనాల్ పనులు పూర్తి చేయకుండా వదిలేసిన బీఆర్‌ఎస్ కారణంగానే సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. నల్లగొండ జిల్లాకు అన్యాయం చేస్తూ డిండి పథకానికి అనుమతులు ఇవ్వలేదని, వ్యక్తిగత కక్షతో బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. పచ్చి అబద్ధాలు చెప్పడంలో హరీశ్‌రావు దిట్ట అని విమర్శిస్తూ, తన పేరును 'గోబెల్స్‌రావు'గా మార్చుకుంటే బాగుంటుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు 2019లో పూర్తయ్యాయని, ఐదేళ్లలో 165 టీఎంసీలు ఎత్తిపోసినా వినియోగించుకున్నది కేవలం 70 టీఎంసీలేనని ఉత్తమ్ గుర్తుచేశారు. తెలంగాణను తాకట్టు పెట్టి కమిషన్ల కక్కుర్తితోనే కాళేశ్వరం నిర్మించారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన విషయంపై సిగ్గుపడకుండా తమపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రస్తుతం ఏటా రూ.20 వేల కోట్ల వరకు వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. ఇదే సమయంలో పెద్దపల్లి జిల్లాలోని గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో చెక్‌డ్యామ్‌లు కూలిన ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నాణ్యత లోపాల వల్ల కూలాయా, లేక ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారా అన్నది తేల్చాలని సూచించారు. రైతాంగానికి నీటిని అందించేందుకు నిర్మించిన చెక్‌డ్యామ్‌లను ఎవరైనా ధ్వంసం చేసినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు..

## సోనియా, రాహుల్‌కు నోటీసులు

ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకునేందుకు ట్రయల్ కోర్టు నిరాకరించింది. దీంతో ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో ఈడీ అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో ఈడీ అప్పీలుపై స్పందన కోరుతూ సోనియా, రాహుల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.ూాఎజవతీఅంవఎవత్‌నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజెఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ. 90కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈవ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, అస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దుబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తుంది.ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు ప్రధాన వాటాదారులు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సూమారు. రూ. రెండువేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.నేషనల్ హెరాల్డ్ పత్రికను 1938లో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో పాటు ఇతర స్వాతంత్ర సమర యోధులు ప్రారంభించారు. దీని నిర్వహణ బాధ్యతలు ూాజీూ అనే సంస్థ చూసుకునేది. ఈ పత్రికకు ఢిల్లీ, ముంబై, లక్నో వంటి నగరాల్లో ఆస్తులు ఉన్నాయి. కాగా ఆస్తుల బదిలీ విధానంలో అక్రమాలు జరిగాయని ఈడీ ఆరోపిస్తుంది.

# బీఆర్‌ఎస్‌ను ఎండగట్టాలి

అసత్య ప్రచారాన్ని ఖండించాలని నిర్ణయించారు. అవసరమైతే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు సభ ముందు ఉంచాలని కూడా సూచించారు.29 నుంచి అసెంబ్లీ సమావేశాలుఈ నెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని, జనవరి రెండో తేదీ నుంచి కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం నాలుగు రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.సమావేశంలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, పంచాయతీ ఎన్నికల ఫలితాల సరళి, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై కూడా చర్చించారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే మంత్రులు, ఎమ్మెల్యేలు మరింత కష్టపడితే ఇంకా ఎక్కువ స్థానాలు వచ్చేవని వ్యాఖ్యానించారు.జిల్లా, మండల ఎన్నికలపై ఫోకస్‌త్వరలో జరగనున్న మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో గట్టిగా పనిచేయాలని సీఎం మంత్రులకు సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల గెలుపు బాధ్యత తీసుకోవాలని, అన్ని జెడ్పీలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జీహెచ్‌ఎంసీలో శివారు మునిసిపాలిటీల విలీనానంతరం చేపట్టిన డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై సమావేశంలో వివరించినట్లు తెలిసింది.

## 45 టీఎంసీలకు ఎట్ల ఒప్పుకున్నారు?

ప్రశ్నించారు. "ఎవరి డైరెక్షన్‌లో మీరు పనిచేస్తున్నారు?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. సమస్యలపై సమాధానాలు చెప్పాల్సిన ప్రభుత్వం చిట్‌చాట్‌లు పెట్టి దాటవేస్తోందని విమర్శించారు. కేసీఆర్ స్టేట్స్‌మన్‌లా మాట్లాడితే, రేవంత్‌రెడ్డి స్ట్రీట్ రౌడీలా చీప్ భాష వాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఫ్రస్ట్రేషన్‌లో సీఎం ఏదేదో మాట్లాడుతున్నారని, మంత్రి ఉత్తమ్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు."299 టీఎంసీలను తెచ్చిందే నాటి కాంగ్రెస్. అదే కాంగ్రెస్ ఇప్పుడు 45 టీఎంసీలకే సరిపోతుందని ఎలా చెబుతుంది?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో 48.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తు చేశారు. ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో కేవలం 11 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చిందని విమర్శించారు.ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను దేశంలో నంబర్ వన్‌గా నిలబెట్టిందే కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. 202223లో 258 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య ఉత్పత్తితో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని, 202021లో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి బీఆర్‌ఎస్ రికార్డు నెలకొల్పిందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పాత ఆరోపణలే మళ్లీ తెస్తున్నారని, మల్లన్నసాగర్, రంగనాయక్ సాగర్, అనంతగిరి కింద సాగైన పంటలన్నీ కాళేశ్వరం నీళ్లతోనే పండినవని తెలిపారు.పాలమూరురంగారెడ్డి పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే, కేసీఆర్ పిలుపుమేరకు ప్రతి తలుపు తట్టి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతామని హరీశ్‌రావు హెచ్చరించారు. "ఇది రాజకీయ అంశం కాదుడ తెలంగాణ భవిష్యత్తు, తెలంగాణ హక్కుల ప్రశ్న" అని ఆయన తేల్చిచెప్పారు.

## రాజకీయ మనుగడ కోసం కేసీఆర్ ఆరాటం

బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన గత ప్రభుత్వమే నిజమైన దద్దమ్మ ప్రభుత్వమని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.కాళేశ్వరంపై చూపిన తపన పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్‌కు ఎప్పుడూ లేదని రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సంగంబండ ప్రాజెక్టులో బండ పగలగొడితే 20 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నా, పదేళ్ల పాలనలో ఆ ఆలోచన కూడా కేసీఆర్‌కు రాలేదని విమర్శించారు. చాలా రోజుల తర్వాత మీడియా ముందుకు వచ్చిన కేసీఆర్ కొత్తగా ఏదైనా చెబుతారని ప్రజలు ఆశించారని, కానీ ఆయన పాత పురాణమే చెప్పారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్న స్పృహ కూడా లేకుండా ఆయన మాట్లాడారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలే 'తోలు తీశారని' గుర్తు చేశారు.ప్రభుత్వం ఏదైనా పొరపాటు చేస్తే ప్రతిపక్షంగా సూచనలు, సలహాలు ఇవ్వాలని తాము ఇప్పటికే అనేకసార్లు బీఆర్‌ఎస్‌ను కోరామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తోలు తీసే హక్కు ప్రజలకే ఉంటుందని, అందుకే వరుస ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు తగిన తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం తోలు తీసేంత సమస్యలేమైనా ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సూచించారు.

## గోవాలో ఎన్డీయేకు ప్రజాభిమాన ముద్ర

వారి అంకితభావమే ఈ ఫలితాలకు మూలకారణమని తెలిపారు.జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై విశ్వాసం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. గోవాలో బీజేపీ నంబర్ వన్ పార్టీగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.సోమవారం వెలువడిన ఫలితాల ప్రకారం, మొత్తం 50 జిల్లా పంచాయతీ స్థానాల్లో బీజేపీ 30 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు సాధించగా, స్వతంత్ర అభ్యర్థులు 5 స్థానాల్లో విజయం సాధించారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ రెండు సీట్లు గెలుచుకోగా, గోవా ఫార్వార్డ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ, రివల్యూషనరీ గోన్స్ పార్టీ ఒక్కో సీటు చొప్పున దక్కించుకున్నాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, కాంగ్రెస్ జీఎఫ్‌పీతో పొత్తు పెట్టుకుంది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.









హైదరాబాద్ లో శీతాకాల విడిదిని ముగించుకుని తిరుగుపయనమైన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు హకీంపేట్ ఎయిర్ పోర్టులో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క తదితరులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

- (నవతరం, హైదరాబాద్)

# నిషేధిత చైనీస్ మాంజాపై ఆంక్షలు

### బాలానగర్ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్

### అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవన్న ఏసీపీ నరేష్‌రెడ్డి





బాలానగర్, నవతరం: నిషేధిత చైనీస్ మాంజా అక్రమ అమ్మకాలు, పంపిణీని అరికట్టేందుకు సైబరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ పర్యవేక్షణలో బాలానగర్ డివిజన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ స్పెషల్ ఆపరేషన్ వివరాలను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. "బాలానగర్ డివిజన్ పరిధిలో చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం, నిల్వ లేదా రవాణాలో పాల్గొన్న వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ... చైనీస్ మాంజాను విక్రయించినా, గాలిపటాలు ఎగరేసేందుకు ఉపయోగించినా... సదరు వ్యక్తులకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ప్రతి సంక్రాంతికి ఈ ప్రమాదకరమైన మాంజా కారణంగా ఎంతో మంది మనుషులు చనిపోతున్నారు లేదా తీవ్రంగా గాయపడుతున్నారు. ముఖ్యంగా పక్షులకు, పర్యావరణానికి ఇది తీవ్ర నష్టం కలిగిస్తుంది అన్నారు. పతంగి దుకాణాల యజమానులు పోలీసుల హెచ్చరికలను నిర్లక్ష్యం చేస్తే, వారు కూడా జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలకు చైనీస్ మాంజా వాళ్ళ కలిగే నష్టాలను తల్లిదండ్రులు విధిగా వివరించి వారికి అవగాహన కల్పించాలన్నారు. "ప్రజలు దీన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించాలని, చైనీస్ మాంజా విక్రయాలు లేదా నిల్వ గురించి ఏ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రమాదాన్ని పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని," ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలను కోరారు.





## కేశప్ప గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సోడం భారతి ప్రమాణస్వీకారం

అశ్వారావుపేట, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ నేపథ్యంలో అశ్వారావుపేట మండలం, కేసపగూడెం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన సోడేమ్.భారతి కి ఉప సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేపట్టిన మడకం.రాంబాబు లకు వార్డు మెంబర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు వార్డ్ మెంబర్లు భేతి ప్రశాంత్, సున్నం పార్వతి, కురుసం బాబురావు, కొవ్వాసి భారతి, అల్లాటి బుల్లిరాజు, సోయం వెంకటమ్మ,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



### అక్షర గళం ప్రజల గళంగా పాత్రికేయరంగంలో పేరు గడించాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవతరం: గాజుల రామారం డివిజన్ మహదేవపురంలో సీనియర్ జర్నలిస్ట్ గోలిపల్లి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర గళం టీవీ అండ్ దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల గళమే అక్షరగళం గా ఈ సంస్థ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మాక్సూద్ అలీ, బోయిని మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



### పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక ను ఆవిష్కరించిన రేవంత్

హైదరాబాద్, నవతరం: గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల విధులు, బాధ్యతలకు సంబంధించి సమగ్ర సమాచారంతో రూపొందించిన గ్రామ 'పంచాయతీ ప్రజా ప్రతినిధుల కర దీపిక'ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలకు సంబంధించి 292 పేజీలతో తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ పుస్తకాన్ని రూపొందించింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. ఈ కరదీపికను ప్రభుత్వం గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు అందించనుంది.



## ప్రమాణ స్వీకార మహోత్సవం

కొడకండ్ల మండలం. పాలకుర్తి, డిసెంబర్22,నవతరం: పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం గ్రామం ముండ్రాయి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నూతనంగా ఎన్నికైన గునిగంటి వెంకన్న ఉప సర్పంచ్ మచ్చ శోభ ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దౌపాటి మల్లేష్ మల్లె పోయిన నరేందర్ తండా రమేష్ కనుకు యాదగిరి మల్లెబోయిన సోమనర్సయ్య ఎం.డి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

### జర్నలిస్టుల హక్కులకు కార్యాచరణ రూపం

### 48 గంటల్లోనే అక్రిడిటేషన్లపై జీవో జారీ



ఖమ్మం, డిసెంబర్ 22,నవతరం : మాట ఇచ్చిన వెంటనే కార్యాచరణకు దిగడం, ప్రకటించిన హామీని ఆలస్యం లేకుండా అమలు చేయడం ఇదే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలనా శైలి అని మరోమారు రుజువైంది. టియుడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ వేదికగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పొందేందుకు అవసరమైన విధివిధానాలపై పది రోజుల్లో జీవో జారీ చేస్తాం అని ప్రకటించిన మంత్రి ఆ మాటకు మరింత విలువ చేకూర్చుతూ 48 గంటలు గడవక ముందే జీవోను విడుదల చేయించారు. ఈ వేగవంతమైన నిర్ణయం జర్నలిస్టుల హక్కుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు, మీడియాపై ఉన్న గౌరవానికి స్పష్టమైన నిదర్శనంగా నిలిచింది. ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ అంశానికి స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ మాటలకే పరిమితం కాకుండా విధానాలుగా మారడంపై జర్నలిస్టు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట%-%చర్య మధ్య అంతరం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్న మంత్రి తీరు ప్రశంసనీయం. ఇది జర్నలిస్టుల భవిష్యత్తుకు భరోసా" అని వారు వ్యాఖ్యానించారు. మీడియా సంక్షేమాన్ని పాలనా అజెండాలో ముందువరుసలో ఉంచుతూ, సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ నిర్ణయంతో మరోమారు జర్నలిస్టుల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.

## ఏసీపీతో సహా సీఐ, ఎస్ఐలు సస్పెండ్

### వరంగల్ పోలీస్ కమిషనరేట్



వరంగల్, డిసెంబర్ 22,నవతరం: గతంలో వరంగల్ ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదురావడంతో దీనిపై విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ డీజిపి ఉత్తర్వులు జారీ చేశారు.

## యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు




భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 22,నవతరం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ ఎస్ సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్) మరియు రీడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ – జాబ్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ రంగంలో పూర్తిగా ఉచిత శిక్షణతో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నట్లు తెలిపారు. స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగిన ఈ శిక్షణకు జిల్లాలోని అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు:**

రీయల్‌టైమ్ ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్, వ్యవధి: 38 రోజులు, విద్యార్హత: 10వ తరగతి / ఇంటర్, వయస్సు: 19 నుండి 28 సంవత్సరాలు, పూర్తి రెసిడెన్షియల్ కోర్సు

**సప్లై చైన్ అసోసియేట్**

వ్యవధి: 53 రోజులు, విద్యార్హత: ఇంటర్, వయస్సు: 18 నుండి 27 సంవత్సరాలు

పూర్తి రెసిడెన్షియల్ కోర్సు, ఎగుమతి–దిగుమతి (ఎక్స్పోర్ట్ –ఇంపార్టెంట్) ఎగ్జిక్యూటివ్

వ్యవధి: 73 రోజులు, విద్యార్హత: గ్రాడ్యుయేషన్, వయస్సు: 18 నుండి 27 సంవత్సరాలు

**పూర్తి రెసిడెన్షియల్ కోర్సు**

ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా నిర్వహించబడుతుందని, అభ్యర్థులకు వసతి మరియు భోజన సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం నెలకు సుమారు రూ.13,000 నుండి రూ.18,000 వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఓరియెంటేషన్ ప్రోగ్రాం తేదీ: 24 డిసెంబర్ 2025, సమయం: ఉదయం 10:30 గంటలకు వేదిక: జిల్లా కలెక్టర్ కార్యాలయం ( ఐ డి ఓ సి ), భద్రాద్రి కొత్తగూడెం లో నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ ప్రారంభ తేదీ 29 డిసెంబర్ 2025 గా నిర్ణయించబడిందని, శిక్షణ కేంద్రం ఎన్ఎస్ఐటి జిక్షన్ రోడ్, విద్యానగర్, హైదరాబాద్ లో ఉంటుందని వివరించారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ కోసం హైదరాబాద్‌కు హాజరుకావలసి ఉండగా, వారి ప్రయాణ టికెట్లు కూడా జిల్లా పరిపాలన యంత్రాంగం ద్వారా అందించబడుతాయని తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు పోస్టర్‌లో ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7995806182 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. మన జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన యువతకు ఇది ఒక గొప్ప అవకాశమని పేర్కొంటూ, అర్హత గల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేయాలి

## నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు .. మాజీఎంపీపీ సోని, మాజీ సర్పంచ్ కిషన్









భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 22, నవతరం: వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలంలోని భోజ్యా తండా గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం పంచాయతీ కార్యదర్శి రమణి అధ్యక్షులను నిర్వహించారు. నూతన సర్పంచ్ గా లావుడియా ద్వాళి, ఉప సర్పంచ్ పొన్నెబోయిన కుశలరావు ముదిరాజ్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోని, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కిషన్ మాట్లాడుతూ.. సర్పంచ్ పదవి గ్రామ అభివృద్ధిలో కీలకమైందని, పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరుతూ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రతి ఒక్క పథకాన్ని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కట్టుబడి ఉందని ఆయన అంటూ , గ్రామాలలో సమస్యలు పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.





















Owned and Published by Sirigiri Varadaraju, Printed at: Shesha Sai Enterprises, Plot No. 98/1, CIE, Phase 2, Gandhinagar, Hyderabad - 37, Telangana State, India, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com